## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.20.07-2018.**

**<u>ట్రాక్టరును అజాగ్రత్తగా నడిపి కారును ఢీకొట్టిన కేసులో నిందితునికి జరిమాన</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.414/2018, సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన కృష్ణా జిల్లా, కంచికచెర్లకు చెందిన బెదం తంబి అలియాస్ మోహన్(25)కు ది.20.07.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.500/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గొల్లపూడికి చెందిన కొడవలి మోహనరావు(52) తనకు ఉన్నటువంటి ఎపి28డియు6577 నెంబరు గల కారుపై ది.28.06.2018వ తేది ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి విజయవాడ వస్తుండగా మధ్యహ్నం12.20 గంటల సమయంలో గొల్లపూడి రింగ్ సెటర్ వద్ద సిగ్నల్ పడగా కారును ఆపగా తన కారు వెనుక వస్తున్న ఎపి37ఎజె5225 నెంబరు గల ట్రాక్టర్‌ను నడుపుతున్నపై నిందితుడు అతి వేగంగా అజాగ్రత్తగా తన ట్రాక్టర్‌ను నడిపి కారును ఢీకొట్టి ప్రమాదానికి కారకుడైనాడు.

జరిగిన ప్రమాదం గురించి భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పై నిందితుడు ది.20.07.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున మేజిస్ట్రేట్ శ్రీ జయరాజు గారు నిందితునకు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---